బీసీల సత్తా చూపిస్తాం..

బీఆర్ఎస్‌తోనే బీసీలకు రాజ్యాధికారం సాధ్యం

ఓటుతో అహంకారులకు బుద్ధి చెప్పాలి

మన ఓట్లు మనమే వేసుకుందామని ఇంటింటికీ ప్రచారం



బీఆర్ఎస్‌తోనే బీసీలకు రాజ్యాధికారం సాధ్యపడుతుందని బీసీ వర్గాలు పేర్కొంటున్నాయి. పార్టీలకు అతీతంగా బీసీలు ఏకమై విజయమే లక్ష్యంగా అడుగులు వేయాలని కోరుతున్నారు. పార్లమెంటులో బడుగు బలహీన వర్గాల గొంతుక వినబడాలంటే కాసానిని గెలిపించుకుని తీరాలని బీసీ సంఘాలు పిలుపునిస్తున్నాయి. ఈ ఎన్నికల్లో బీసీలు సంఘటితం కాకపోతే.. మున్ముందు మరింతమంది నాయకులు కాంగ్రెస్ నేత మోహన్‌రెడ్డిలాగే అహంకారపూరితంగా మాట్లాడతారని బీసీ సంఘాల నేతలు పేర్కొంటున్నారు. కులహంకారంతో మాట్లాడుతున్న నేతలకు వత్తాసు పలికితే రాబోయే రోజుల్లో బీసీ వర్గాలకు ఎదురయ్యే పరిస్థితులు ఇప్పుడే కండ్ల ముందర కదలాడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మన ఓట్లు మనమే వేసుకుందాం.. అనే నినాదాన్ని అన్ని గ్రామాలకు, బీసీ కులాలకు చేరేటట్లు చేసి మేల్కొలుపుదామని చెబుతున్నారు. బీసీలను ఓటు బ్యాంకుగా మాత్రమే చూసే నేతలకు ఈ ఎన్నికల్లో వేసే ప్రతి ఓటు చెంపపెట్టులా ఉండాలన్నారు. **- రంగారెడ్డి, ఏప్రిల్ 27 (నమస్తే తెలంగాణ)**

గులాబీ జెండా ఎగురవేద్దాం

చేవెళ్ల పార్లమెంట్ గడ్డపై గులాబీ జెండాను ఎగురవేద్దాం. బీసీ నేత కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించి ఎంపీగా పార్లమెంట్‌కు పంపుదాం. బీసీల ఏకైక గొంతుకైన కాసానికి ప్రతి బీసీ మద్దతుగా నిలువాల్సిన అవసరం వచ్చింది. అయన చేసిన పోరాటాల ఫలితంగా ఎంతో మంది బీసీలు ఆర్థికంగా ఎదిగారు.

- హుస్సేన్, బషీరాబాద్

బీసీలంతా ఒక్కటయ్యే అవకాశం వచ్చింది

బీసీలంతా ఒక్కటయ్యే మంచి అవకాశం వచ్చింది. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చేవెళ్ల పార్లమెంట్ స్థానం నుంచి బీసీ అయిన కాసాని జ్ఞానేశ్వర్‌ను పార్లమెంట్ అభ్యర్థిగా పోటీకి దింపడంతోనే దాదాపు గెలుపు ఖాయమైంది. బీసీలంతా ఒక్కటైతే కాసానికి భారీ మెజార్టీ వస్తుంది. ఈ అవకాశం మళ్లీ రాదు.

- సునీల్‌ప్రసాద్, బషీరాబాద్

బీసీల ఐక్యతకు మంచి అవకాశం

చేవెళ్ల పార్లమెంటు స్థానానికి బీఆర్ఎస్ పార్టీ తరపున బీసీ నేత కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకుందాం. బీసీల బలం.. ఐక్యతను నిరూపించుకోవడానికి మంచి అవకాశం వచ్చింది. బీసీలు ఏ పార్టీలో ఉన్నా పార్టీలకు అతీతంగా బీసీ నేతను గెలిపించుకుందాం. బీసీలు ఎక్కువ జనాభా ఉన్న మనలో ఐక్యత లేకపోవడంతో ప్రజాప్రతినిధులుగా ఎదగలేకపోతున్నాం.

- రాజశేఖర్, మోత్కుపల్లి, మొయినాబాద్

బీసీలు చట్ట సభల్లో ఉండాలి

బీసీలు చట్ట సభల్లో ఎంత ఎక్కువ మంది ఉంటే అంత బీసీలకు మేలు జరుగుతుంది. బీసీ జనాభా ఎక్కువగా ఉన్నా బీసీలకు రావాల్సిన హక్కులు అందడంలేదు. అన్ని బీసీ సంఘాలు ఏకమై బీసీ నేతను ఎన్నుకుందాం. దీంతో ప్రభుత్వాల నుంచి వచ్చే పథకాలు సక్రమంగా అందుతాయి. బీసీలంతా మేలుకోవాలి.

- అరుణ్‌కుమార్, మత్స్య సహకార సంఘం ప్రధాన కార్యదర్శి, ఎన్కేపల్లి, మొయినాబాద్

బీసీలకు మంచి అవకాశం కల్పించారు కేసీఆర్

ఏ పార్టీలు బీసీలకు కల్పించని అవకాశాన్ని బీఆర్ఎస్ పార్టీ నుంచి కేసీఆర్ కల్పించారు. చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని బీసీలందరూ ఒక్కతాటిపైకి వచ్చి ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు ఓటు వేసి గెలిపించుకునే అవకాశం వచ్చింది. ఢిల్లీలో బీసీ వాదం వినిపించేలా అధిక మెజార్టీనిస్తాం. జ్ఞానేశ్వర్ గెలుపునకు బడుగు, బలహీన వర్గాలకు చెందిన మేధావులు, విద్యావంతులు, యువకులు ఏకమౌతున్నారు.

- కరీం, రాకంచర్ల, పూడూరు మండలం

పార్టీని వీడిన నాయకులకు బుద్ధిచెప్తాం

బీసీలంతా ఏకమై బీఆర్ఎస్ పార్టీని వీడి ఇతర పార్టీలకు వెళ్లిన నాయకులకు జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో సరైన బుద్ధిచెప్తాం. చేవెళ్ల ఎంపీ టికెట్‌ను సామాజిక వర్గానికి చెందిన కాసాని జ్ఞానేశ్వర్‌కు బీఆర్ఎస్ కేటాయించడం సంతోషం. కాసాని ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో మంచి పేరున్న బీసీ వర్గానికి చెందిన నాయకుడు. భారీ మెజార్టీతో గెలిపిస్తాం.

- శ్రీనివాస్‌గౌడ్, పూడూరు మండలం

బీసీల ఐక్యతను చాటుదాం

చేవెళ్ల బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం. బీసీ సామాజిక వర్గానికి ఎంపీ టికెట్ ఇచ్చిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బీసీలకు పెద్దపీట వేశారు. కాసానిని గెలిపిస్తే సామాజికంగా బీసీలకు న్యాయం జరుగుతుంది. బీసీల్లో బడుగు బలహీనవర్గాలకు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి.

- మధుకర్, బూచన్‌పల్లి, మర్పల్లి

బీసీల సత్తా చాటుదాం

వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేసే నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్. ఎన్నో ఏండ్లుగా అగ్రవర్గాలకు చెందిన నాయకుల గెలుపు కోసం బీసీ నేతలే అహర్నిశలు శ్రమించారు. ఇప్పుడు అన్ని వర్గాల ప్రజలు కలిసికట్టుగా బీసీ నాయకుడిని చేవెళ్ల గడ్డ నుంచి ఎంపీగా గెలిపించుకోవాలి. ప్రత్యేకంగా బీసీ నేతలు రాజకీయాలను పక్కనబెట్టి విజయమే లక్ష్యంగా పనిచేయాలి.

- వెంకటేశ్, కల్కోడ, మర్పల్లి

బీసీలంతా ఐక్యతతో గెలిపించుకోవాలి

బీసీ సామాజిక వర్గానికి చెందిన కాసాని జ్ఞానేశ్వర్‌ను అఖండ మెజార్టీతో గెలిపించుకొని బీసీల ఐక్యతను ఢిల్లీలో చాటిచెప్పాలి. రాజకీయాలతో ఓట్లను చీల్చుకుని మన ఐక్యతను కోల్పోతే ఎదుటివారి ముందు పలుచన అవుతాం. ఈసారి కచ్చితంగా కాసానిని రాజకీయాలకు అతీతంగా గెలిపించుకోవాలి. లేదంటే అగ్రవర్గాల నేతల విమర్శలను చవిచూడాల్సిన పరిస్థితులు ఎల్లప్పుడూ ఉంటాయి.

- నాగేశ్‌యాదవ్, వట్టినాగులపల్లి

బీసీని బలపర్చి ఐక్యతను చాటుదాం

అన్ని రాజకీయ పార్టీల బీసీ నేతలు ఈసారి బీసీ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులను గెలిపించుకునేందుకు రాజకీయాలను పక్కన పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. గతంలో అన్ని రాజకీయ పార్టీలు మన ఓట్లను రాజకీయంగా వాడుకునేవారు. ప్రస్తుతం చేవెళ్ల పార్లమెంటు అభ్యర్థిగా కాసాని జ్ఞానేశ్వర్‌కు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ టికెట్ ఇవ్వడం సంతోషంగా ఉన్నది. బీసీలంతా ఐకమత్యాన్ని ప్రదర్శించి కాసానిని గెలిపించుకోవాలి.

- వెంకటేశ్‌యాదవ్, నార్సింగి

బీసీల సత్తా చాటుదాం

కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటేనే బీసీల పరువు దక్కుతుంది. లేదంటే బీసీలను చులకన చేసి మాట్లాడుతారు. ఇప్పటికే బీసీలకు దమ్మూ, ధైర్యం లేదంటున్నారు. బీసీలు ఒక్కటై కాసానికి సంపూర్ణ మద్దతు ఇవ్వాలి. మన ఓట్లు మనమే వేసుకుందామని ఇంటింటికీ తిరిగి ప్రచారం చేద్దాం. **- నరేశ్ కుమార్, ఆరె కటిక సంఘం నాయకుడు**

మన ఓట్లు మనమే వేసుకుందాం

మన ఓట్లు మనమే వేసుకుందాం. బీసీ అభ్యర్థిని గెలిపించుకుందాం. 93 బీసీ కులాలను ఐక్యం చేద్దాం. రాజ్యాధికారం వైపు పయనిద్దాం. బీసీలకు పార్లమెంటు ఎన్నికల్లో సీట్లు ఇవ్వడానికి ఆలోచన చేస్తున్నారు. బీసీల గురించి మాట్లాడేవారికి గుణపాఠం చెప్పాలంటే చేవెళ్ల నుంచి బీసీ అభ్యర్థిని గెలిపించుకుందాం. **- వెంకటేశ్, రజక సంఘం నాయకుడు**

బీసీ నాయకుడినే గెలిపించి తీరుతాం

బీసీలు పార్టీలకు అతీతంగా బీసీ అభ్యర్థి కాసానికి ఓటు వేసి గెలిపించాలి. బీసీలందరూ ఐకమత్యంతో రాజకీయ కుట్రలను తిప్పికొట్టాలి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలలకే బీసీలంటే చిన్నచూపు చూస్తున్నది. చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న జ్ఞానేశ్వర్‌కు ఓటు వేసి కాంగ్రెస్ లాంటి పార్టీలకు బుద్ధి చెప్పాలి.

- రాణి, కృష్ణ కాలనీ

బీసీల సత్తా చూపుతాం

చేవెళ్ల గడ్డపై రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కాసానికి ఓటు వేసి గెలిపించుకుంటాం. బీసీలందరం ఐక్యతతో ముందుకు సాగి కాంగ్రెస్ పార్టీకి బీసీల సత్తా ఏంటో చూపిస్తాం. బీసీలను చిన్నచూపు చూస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఊరుకునే ప్రసక్తి లేదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చీరాగానే ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం సరికాదు.

- అశోక్, హఫీజ్‌పేట్

తెలంగాణ భవన్‌లో ప్రొ.జయశంకర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్, తదితరులు

రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ వేడుకల్లో జిల్లా అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్

బీఆర్ఎస్‌తోనే తెలంగాణ అభివృద్ధి

- **ఎమ్మెల్యేలు మాగంటి గోపినాథ్, ప్రకాశ్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి**
- **ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు**

బంజారాహిల్స్, ఏప్రిల్ 27: బీఆర్ఎస్ పార్టీ మాత్రమే తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆత్మ గౌరవాన్ని కాపాడడంతోపాటు పేదల కష్టాలను అర్థం చేసుకుంటూ సరైన పాలన అందించే శక్తియుక్తులు కలిగి ఉందని హైదరాబాద్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ అన్నారు. బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవంలో భాగంగా శనివారం తెలంగాణ భవన్‌లో ప్రొ.జయశంకర్ విగ్రహానికి ఆయన పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఉద్యమసారధి కేసీఆర్ నాయకత్వంలో పోరాటం ద్వారా రాష్ట్రాన్ని సాధిం చడంతో పాటు పదేళ్లపాటు తెలంగాణ రాష్ట్రాన్ని అద్భుతమైన అభివృద్ధి దిశలో తీసుకువెళ్లిన ఘనత బీఆర్ఎస్ పార్టీకే దక్కిందన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ తప్పుడు హామీలతో అధికారంలోకి వచ్చిందని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో దారుణంగా విఫలమయిందన్నారు. తెలంగాణ ప్రజలు మొత్తం మరోసారి బీఆర్ఎస్ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారన్నారు. పార్టీ అధినేత కేసీఆర్ రాష్ట్రంలో చేపట్టిన బస్సుయాత్రకు వస్తున్న ఆదరణను చూసి కాంగ్రెస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు వెల్దండ వెంకటేశ్, రాజ్‌కుమార్ పటేల్ పాల్గొన్నారు.

రాజేంద్రనగర్ డివిజన్‌లో టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ ం సందర్భంగా జెండాను ఆవిష్కరించిన ధర్మారెడ్డి

కేసీఆర్ న్యాయకత్వంలోనే అభివృద్ధి

శంషాబాద్ రూరల్, ఏప్రిల్ 27 : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ న్యాయకత్వంలోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని బీఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి తెలిపారు. శనివారం శంషాబాద్ పట్టణంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ వేడుకలు మున్సిపల్ అధ్యక్షుడు వెంకటేశ్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు చంద్రారెడ్డిల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ముఖ్యఅతిథులుగా జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్‌లు హాజరై పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని వివరించారు. తెలంగాణ అభివృద్ధి కేవలం కేసీఆర్‌తోనే సాధ్యమని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను తరిమి కొట్టి బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో శంషాబాద్ జడ్పీటీసీ తన్వీరాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ బండి గోపాల్‌యాదవ్, పలువురు కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్‌లు పాల్గొన్నారు.

భారీ మెజార్టీతో గెలిపించాలి..

బండ్లగూడ,ఏప్రిల్ 27: టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని టీఆర్ఎస్ శ్రేణులు రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ఘనంగా నిర్వహించారు. రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు ధర్మారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటువేసి టీఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.

30న అమర కళాకారుల సంస్మరణ సభ

ఖైరతాబాద్, ఏప్రిల్ 27 : ఉద్యమ అమర కళాకారుల వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 30న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రజా ఉద్యమ అమర కళాకారుల సంస్మరణ సభ నిర్వహిస్తున్నట్లు విశ్వజన కళామండలి వ్యవస్థాపకులు మాస్టర్ జీ తెలిపారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సంస్మరణ సభకు సంబంధించిన పోస్టర్లను వేదిక వ్యవస్థాపకులు యాదగిరితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాటం, శ్రీకాకుళం, జగిత్యాల జైత్రయాత్ర నుంచి ప్రత్యేక రాష్ట్ర సాధన వరకు సాగిన పోరాటంలో తమ ఆటా పాటల ద్వారా ప్రజలను చైతన్యం చేస్తూ నెలకొరిగిన అమరకళాకారులను తలుచుకోవడం మనందరి బాధ్యత అన్నారు. వారి ఆశయాలను నెరవేర్చేందుకు ఈ సభను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో భవన నిర్మాణ కార్మికుల సమాఖ్య నాయకులు కేసీఎస్ ప్రసాద్, తెలంగాణ అమరవీరుల ఆశయ సాధన సమితి నాయకులు సాయిరాం, రెడ్‌ఫ్లాగ్ కల్చరల్ వింగ్ ప్రతినిధి ఖాసీం, తాపీ కార్మిక సంఘం నాయకులు దయన్న, కవి, రచయిత ఇంద్రవెల్లి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం..

మైలార్‌దేవ్‌పల్లి, ఏప్రిల్ 27: రక్తదానం ప్రాణదానంతో సమానం అని ప్రతి ఒక్కరు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని మహవీర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల కార్యదర్శి సంరెడ్డి సురేందర్‌రెడ్డి పేర్కొన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఉస్మానియా ప్రభుత్వ ఆసుపత్రి సౌజన్యంతో శనివారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో 122 మంది విద్యార్థులు పాల్గొని రక్తదా నం చేశారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లు అందజే శారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి సంరెడ్డి సురేందర్‌రెడ్డి , జాయింట్ సెక్రెటరీ సంరెడ్డి ధనుంజయ్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఉషశ్రీ, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ వీరేంద్ర, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన కార్యకర్తలతో ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్‌రెడ్డి

లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు అత్యధిక స్థానాలు

బంజారాహిల్స్,ఏప్రిల్ 27: పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అత్యధిక స్థానాల్లో విజయం సాధించి తిరిగి రాష్ట్ర రాజకీయాలను శాసించ డం ఖాయమని ఖైరతాబాద్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్‌రెడ్డి అన్నారు. బంజారాహిల్స్ రోడ్ నం. 12లోని ఎన్‌బీటీనగర్‌కు చెందిన పలు పార్టీల కార్యకర్తలు రమేశ్ ఆధ్వర్యంలో శనివారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాలుగు నెలల్లోనే ప్రజలంతా కాంగ్రెస్ పాలనపై విసిగిపోయారని, లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పడం ఖాయమన్నారు.

మధుమేహ చికిత్సలో వచ్చిన మార్పులపై సదస్సు

బంజారాహిల్స్, ఏప్రిల్ 27: బంజారాహిల్స్‌లోని పార్క్ హయత్‌లో శనివారం 'డియర్ అప్‌డేట్–2024' పేరుతో 13వ వార్షిక సదస్సును నిర్వహించారు. మధుమేహ చికిత్సలో వస్తున్న మా ర్పులు, ఇన్సులిన్ వాడకంపై అపోహలు, ఇన్సులెన్ తీసుకునేందుకు అత్యాధునిక పరికరాలు, తదితర అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి నగేశ్ , సదస్సు నిర్వాహకులు, డియర్ డయాబెటిస్ జనరల్ సెక్రటరీ జయప్రకాశ్ సాయి , డా.ఆర్‌కే.సాహే, అపోలో ఆస్పత్రి డా.సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తిచేయండి..

జూబ్లీహిల్స్, ఏప్రిల్ 27 : మే 13న జరగనున్న లోక్‌సభ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేయాలని పార్లమెంట్ ఎలక్షన్ జనరల్ అబ్జర్వర్ సరోజ్ కుమార్ అధికారులను ఆదేశించారు. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియ సజావుగా.. ప్రశాంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. శనివారం యూసుఫ్‌గూడ కోట్లవిజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేయనున్న జూబ్లీహిల్స్ డీఆర్‌పీ సెంటర్, కౌంటింగ్ కేంద్రాలను ఏఆర్ఓలు దశరథ్ సింగ్ రాథోడ్ (ఆర్‌డీఓ), సేవా ఇస్లావత్ (ఈఆర్ఓ/డీసీ), నయీముద్దీన్ (తాసీల్దార్) తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా రిసెప్షన్ కేంద్రాల ఏర్పాటును, ఈవీఎంల డిస్ట్రిబ్యూషన్ సెంటర్ను, బ్యాలెట్ బాక్సులను భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో పలు పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి ఎన్నికల అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఈఈ రాజ్ కుమార్, ఏసీపీ రాణి, ఏఎంసీ ఎస్.వై.కమల్, ఇన్‌చార్జి ఏఎంసీ బాల్‌రాజ్, తదితరులు పాల్గొన్నారు.

యూసుఫ్‌గూడ కేవీబీఆర్ స్టేడియంలో డీఆర్‌సీ, కౌంటింగ్ సెంటర్‌ను అధికారులతో కలిసి సందర్శిస్తున్న జనరల్ అబ్జర్వర్ సరోజ్ కుమార్

పోలింగ్ శాతం పెంచాలి..

జూబ్లీహిల్స్,ఏప్రిల్27: లోక్‌సభ ఎన్నికల్లో పోలింగ్ శాతం పెంచేలా చర్యలు తీసుకోవాలని ఎన్నికల జనరల్ అబ్జర్వర్ డి.సరోజ్ కుమార్ సిబ్బందికి సూచించారు. శనివారం జూబ్లీహిల్స్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో 134 లొకేషన్స్‌లో ఉన్న పలు పోలింగ్ బూత్‌లను అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా పోలింగ్ బూత్‌ల్లో సౌకర్యాలుపరిశీలించిన అనంతరం ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు. అసెంబ్లీ సెగ్మెంట్ ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

జూబ్లీహిల్స్‌లో పెరిగిన ఓటర్లు..

జూబ్లీహిల్స్,ఏప్రిల్27: జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 1,791 మంది ఓటర్లు పెరిగారు. తాజా ఓటరు జాబితా ప్రకారం 3,87,056 మంది ఓటర్లు తేలారు. అందులో 2,01,810 మంది పురుషులు, 1,85,224 మంది మహిళలు, 22 మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జూబ్లీహిల్స్‌లో 3,85,265 మంది ఓటర్లుండగా అందులో 2,02,308 పురుషులు, 1,82,937 మం ది మహిళలు, 20 మంది థర్డ్ జెండర్ ఓటర్లున్నారు. కాగా ఇటీవల చేపట్టిన ఓటరు జాబితా ప్రక్షాళనలో జూబ్లీహిల్స్ ని యోజకవర్గంలో నకిలీ ఓట్లతో పాటు ఇతరత్రా 4,840 ఓట్లు తొలగించినట్లు జిల్లా ఎన్నికలఅధికారులు ప్రకటించడం విశేషం.

మధురానగర్ పీఎస్ తనిఖీ

వెంగళరావునగర్,ఏప్రిల్ 27: లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో మధురానగర్ పోలీసు స్టేషన్‌ను వెస్ట్‌జోన్ డీసీపీ ఎస్ఎం విజయ్ కుమార్ శనివారం తనిఖీ చేశారు. రౌడీ షీటర్ల కదలికలపై నిఘా పెట్టాలని..ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా పోలీసు స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించారు. పంజాగుట్ట ఏసీపీ విజయ్‌కుమార్, సీఐ మధుసూదన్ రెడ్డిలు డీసీపీకు కేసుల వివరాలను వివరించారు.

కార్మికుల పక్షాన సీఐటీయూ పోరాటం

మైలార్‌దేవ్‌పల్లి, ఏప్రిల్ 27: కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సీఐటీయూ పోరాడుతుందని రంగారెడ్డి జిల్లా సీఐటీయూ ఉపాధ్యక్షుడు రుద్రకుమార్, జిల్లా నాయకుడు కురుమన్నలు వెల్లడించారు. కాటేదాన్ డంపింగ్ యార్డులో శనివారం సీఐటీయూ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇంటిగ్రేటెడ్ మున్సిపల్ సాలిడ్ వేస్ట్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు బాలకృష్ణ, మోహన్‌ల అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు సమస్యలపై చర్చించారు.

నకిలీ మద్యం పట్టివేత..

బండ్లగూడ,ఏప్రిల్ 27: ముంబై నుంచి హైదరాబాద్‌కు నకిలీ మద్యం తరలిస్తున్న ముఠాను శంషాబాద్ జోన్ ఎక్సైజ్ జోన్ బృందం పట్టుకున్నది.ఎక్సైజ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..ముంబైకి చెందిన రాహుల్ నిషిత ట్రావెల్స్ ద్వారా నకిలీ మద్యంను హైదరాబాద్‌కు తరలిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు శనివారం ఉదయం పోలీస్ అకాడమీ వద్ద తనిఖీలు చేపట్టి.. బస్సును ఆపి తనిఖీ చేసి.. 55 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. అక్తర్ మహ్మద్,అజ్రత్ అలీలను అదుపులోకి తీసుకుని బస్సును కూడా సీజ్ చేసినట్లు శంషాబాద్ జోన్ ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మరో ఇద్దరిని అరెస్ట్ చేయవలసి ఉందని తెలిపారు. సమావేశంలోఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్‌దేవేందర్, ఎస్సైలు పాల్గొన్నారు

అప్పు తిరిగి ఇవ్వకుండా బెదిరింపులు

బంజారాహిల్స్,ఏప్రిల్ 27: తీసుకున్న అప్పు తిరిగి చెల్లించకుండా వేధిస్తుండడంతో పాటు బెదిరింపులకు గురిచేస్తున్న మహిళపై ఫిలింనగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. ఫిలింనగర్‌లోని ఎంఆర్‌సీ కాలనీలో నివాసం ఉంటున్న కె.భవానీ అనే మహిళ అదే ప్రాంతానికి చెందిన శృతికి రూ.4లక్షల అప్పు ఇచ్చింది. ష్యూరిటీగా స్థలానికి సంబంధించిన డాక్యుమెంట్లు పెట్టుకుంది. అయితే సమయం దాటినా డబ్బులు ఇవ్వకపోవడంతో ఇటీవల వారి మధ్య గొడవలు జరిగాయి. తాను అప్పు తీసుకోలేదంటూ శృతి చెప్పడంతో ఈ వ్యవహారాన్ని కోర్టులోనే తేల్చుకుంటానని భవానీ పేర్కొంది. దాంతో గత కొన్నిరోజులుగా తనను శృతి తీవ్రస్థాయిలో బెదిరిస్తోందని, సోషల్‌మీడియాలో , మీడియాకు ఎక్కిస్తానంటూ వాట్సప్ కాల్స్ చేస్తూ హెచ్చరిస్తోందంటూ బాధితురాలు భవానీ శనివారం ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు శృతి మీద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

చెరువు స్థలాన్ని కాపాడాలని వినతి..

బండ్లగూడ,ఏప్రిల్ 27 : ఆక్రమణలకు గురవుతున్న చెరువుల స్థలాలను కాపాడాలని గంధంగూడ గ్రామానికి చెందిన భోగాల శ్రీకాంత్, దుడ్డు ఆకాశ్‌లు శనివారం గండిపేట తాసీల్దార్ శ్రీనివాస్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గండిపేట మండల పరిధిలోని గంధంగూడ రెవెన్యూ సర్వే నంబర్ 66లో నాలుగు ఎకరాల 16 గుంటలు ఉండేదన్నారు. గత కొంత కాలంగా ఆ చెరువుకు సంబంధించిన స్థలాన్ని కబ్జా చేస్తున్నారని తెలిపారు. వెంటనే రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

ఐఆర్‌సీఎస్ ఆయుర్వేదిక్ జిల్లా కన్వీనర్‌గా డాక్టర్ లక్ష్మీ సౌజన్య

జూబ్లీహిల్స్, ఏప్రిల్ 27: ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ హైదరాబాద్ శాఖ ఆయుర్వేదిక్ జిల్లా కన్వీనర్‌గా డాక్టర్ లక్ష్మీ సౌజన్యను నియమించినట్లు ఐఆర్‌సీఎస్ హైదరాబాద్ జిల్లా చైర్మన్ భీమ్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు శనివారం నగరంలో జరిగిన ఒక కార్యక్రమంలో నియామకపత్రాన్ని అందజేశారు. ఆయుర్వేద వైద్యంపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.

ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు బుద్ధి చెప్పాలి

- **చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసానిని భారీ మెజార్టీతో గెలిపించాలి**
- **మైనార్టీ మహిళల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, మాజీ హోంమంత్రి మహమూద్ అలీ, అభ్యర్థి కాసాని**

బీఆర్ఎస్ మైనార్టీ మహిళల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, చిత్రంలో మాజీ హోంశాఖ మంత్రి మహమూద్ అలీ, ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్

మైలార్‌దేవ్‌పల్లి, ఏప్రిల్ 27: ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని, ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికల్లో మరోసారి ప్రజలను మోసం చేసేందుకు కాంగ్రెస్, బీజేపీలు కుమ్మక్కై వస్తున్నాయని, వారికి తగిన బుద్ధి చెప్పాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్, మాజీ హోం మంత్రి మహమూద్ అలీ, బీఆర్ఎస్ చేవెళ్ల అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌లు అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం మైనార్టీ మహిళ బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాన్ని శనివారం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ దుర్గా కన్వెక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారు హాజరై మాట్లాడుతూ .. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు మోసపూరిత హామీలు ఇస్తూ ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నాయన్నారు. ఆరు గ్యారంటీలు అంటూ కాంగ్రెస్ చేసిన మోసం ప్రజలు గుర్తించారన్నారు. పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్, బీజేపీ నాయకులు చెబుతున్న మాయమాటలు ప్రజలు నమ్మరని పేర్కొన్నారు. బీజేపీ మతాల మధ్య చిచ్చుపెట్టేందుకు చూస్తుందన్నారు. విభజించు పాలించు అనే సూత్రాన్ని నమ్ముకొని వెళ్తు న్న బీజేపీకి ప్రజలు తగిన బుద్ధిచెప్పాల న్నా రు. చేవెళ్ల నియోజకవర్గంలోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మైనార్టీ నాయకుడు ముకిద్‌చంద్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ యూత్ అధ్యక్షుడు రఘు యాదవ్, డివిజన్ మైనార్టీ అధ్యక్షుడు అతహుల్లా, ఫయిమ్, సన్నాహుల్లా, రహీముద్దీన్, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

కాసాని గెలిస్తేనే అభివృద్ధి సాధ్యం..

ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్

శంషాబాద్ రూరల్, ఏప్రిల్ 27 : చేవెళ్ల ఎంపీగా బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలిస్తేనే అభివృద్ధి సాధ్యమని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ పేర్కొన్నారు. శనివారం శంషాబాద్ పట్టణంలోని జిల్లా కార్యాల యంలో మండలంలోని రామంజాపూర్, జూకల్, పెద్దషాపూర్ గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో ఆయన ప్రత్యేక సమావే శం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... చేవెళ్ల ఎంపీగా బీసీ నాయకుడైన కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలిస్తేనే చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని వివరించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ 150 రోజుల పాలనలో ప్రజలు అనేక కష్టాలతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మరోసారి కాంగ్రెస్‌కు ఓటువేస్తే అభివృద్ధి పూర్తిగా నిలిచిపోతుందన్నారు. చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియో జకవర్గాల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీలు, మైనార్టీలు కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించడం కోసం సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. గ్రామాల్లోని నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి.. అభ్యర్థి కాసానికి ఓటు వేయించే విధంగా కృషి చేయాలన్నారు. చేవెళ్ల ఎంపీగా కాసానిని గెలిపించి కేసీఆర్‌కు బహుమతిగా ఇద్దామన్నారు. సమావేశంలో రాష్ట్ర నాయకుడు గణేశ్‌గుప్తా, జడ్పీటీసీ తన్వీరాజు, మండల పార్టీ అధ్యక్షుడు చంద్రారెడ్డి, మున్సిపల్ అధ్యక్షు డు వెంకటేశ్ గౌడ్, జిల్లా నాయకుడు నీరటి రాజుముదిరాజ్, మాజీ సర్పంచ్‌లు సత్యనారాయణగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, మండల కో–ఆప్షన్ సభ్యుడు గౌస్‌పాషా, సహకార సంఘం వైస్ చైర్మన్ ప్రభుసాగర్, రవీందర్‌నాయక్, ఉదయ్‌కుమార్ గౌడ్, సత్యనందం, నరేశ్‌గౌడ్, శివరాంనాయక్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.